12.12.1997 శుక్రవారం 12 పేజీలు సంపుటి: 69 సంచిక: 50 విడిప్రతి రూ. 2.00లు Phone 327354 Regd. No. HNL 18

# జమీన్ రైతు


VIMAL ఓన్లీ విమల్
మిల్స్ షోరూం
గాంధీబొమ్మ సెంటర్
ట్రంకురోడ్డు, నెల్లూరు
ఫోన్: 320257
సూటింగ్స్, షర్టింగ్స్, శారీస్, డ్రెస్ మెటీరియల్స్

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి

## గెల్చే గుర్రాలకే పరుగు ఛాన్స్

కాసుల గలగలలతో తెలుగుదేశం, రిక్తహస్తాలతో కాంగ్రెస్ పార్టీ లోక్‌సభ ఎన్నికలను ఎదుర్కోబోతున్నాయి. యునైటెడ్ ఫ్రంట్ కన్వీనర్‌గా కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో, ఆతర్వాత దానికూల్చి వేతలో చక్రం తిప్పిన చంద్రబాబు నాయుడుకు లోక్‌సభ ఎన్నికలు `చావు - బతుకు' సమస్యగా తయారయ్యాయి. గత లోక్‌సభ ఎన్నికల అనంతరం ఏర్పడిన రాజకీయ విచిత్ర పరిస్థితిని చంద్రబాబు సొమ్ము చేసుకొని రాత్రికి రాత్రే జాతీయ స్థాయికి ఎగబాకాడు. అతుకుల బొంతకు యునైటెడ్ ఫ్రంట్ అనే పేరు పెట్టి దానికి కన్వీనర్‌గా వుంటూ జాతీయ రాజకీయాల్లో ఒక వెలుగు వెలిగాడు. ఇప్పుడు వున్న పళంగా లోక్‌సభ ఎన్నికల్లో డుమ్మాకొడితే జాతీయ రాజకీయాల్లో `బాబు' పేరు తుడిచి పెట్టుకుపోతుంది. ఈ కారణంగానే రాష్ట్రంలో కనీసం 30 నుంచి 36 స్థానాలను తెలుగుదేశంకు దక్కేలా చంద్రబాబు తనకు తెలిసిన (అ)రాజకీయ

> జాతీయ రాజకీయాల్లో ప్రాభవం కాపాడుకోను కనీసం 30 స్థానాల్లో విజయం కోసం చంద్రబాబు కసరత్తు చేస్తున్నాడు!

టక్కుటమార విద్యల్ని ఈ ఎన్నికల్లో ప్రదర్శించ బోతున్నాడు. ఇందులో భాగంగా మొదట అభ్యర్థుల ఎంపికను పకడ్బందీగా చేస్తున్నాడు. కులాల రిజర్వేషన్లు, మహిళా అభ్యర్థుల మొహమాటం పక్కన బెట్టి "గెలుపు గుర్రాల"కె టిక్కెట్ కేటాయిస్తున్నాడు. ఎన్నికలు ఎలాగూ తప్పవని ముందుగానే ఊహించిన చంద్రబాబు అంహా నియోజకవర్గాల్లో పరిస్థితుల్ని అంచనా వేయించి సూత్రప్రాయంగా తయారు చేసిన అభ్యర్థుల జాబితాను కంప్యూటర్‌లో ఎక్కించాడు. చిన్న చిన్న మార్పులు, చేర్పులు మినహా ఇదే జాబితా ప్రకారం అభ్యర్థుల్ని ప్రకటించవచ్చు. ప్రస్తుత ఎంపీల్లో ఇద్దరిమీద `వేటు' పడే అవకాశాలున్నాయి. కేంద్ర మంత్రి శ్రీ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లుకు ఈసారి టిక్కెట్ ఇవ్వకపోవచ్చు. బాపట్ల లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఉమ్మారెడ్డి ఎన్నికయ్యారు. గత ఎన్నికల్లో ఊరుపేరు లేని అనామక వ్యక్తి విజయప్రాద్ మీద

కొరవ 11 పేజీలో

## జీతాలకే గతిలేనప్పుడు ఈ కోట్లెట్లా వస్తాయి?

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు హడావుడిగా ప్రకటించిన ఎన్నికల వరాలు నీటి మూటలేనని ఆచరణలో తేలిపోయింది. లోక్‌సభ రద్దు చేసిన రోజునే చంద్రబాబు నాయుడు అత్యవసరంగా రాష్ట్ర మంత్రి వర్గ సమావేశం ఏర్పాటు - చేసి రాష్ట్ర ప్రజానీకానికి "ఎన్నికల వరాల్ని" ప్రకటించారు. రెండేళ్లుగా రాష్ట్రంలో కొత్త విద్యుత్ కనెక్షన్‌లు ఇవ్వకుండా ఆంక్ష వుంది; రైతులందరూ, ముఖ్యంగా మెట్ట ప్రాంత రైతాంగం దీనివల్ల నరక యాతన అనుభవిస్తోంది. రేపటి ఎన్నికలలో రైతులు తమ పార్టీ పట్ల ఆగ్రహం వెళ్ల గక్కుతారనే భయంతో రెండున్నర లక్షల విద్యుత్ కనెక్షన్లను కొత్తగా ఇస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. అలాగే రాష్ట్రంలో బలహీన వర్గాల కోసం మొత్తం 4 లక్షల ఇళ్లను కొత్తగా మంజూరు చేస్తున్నట్లు కూడా ప్రకటించారు. ఈ రెండు నిర్ణయాలు ఆచరణలో సాధ్యం కానివన్న సంగతి

> కొత్త కరెంట్ కనెక్షన్లకు, 4 లక్షల ఇళ్లకు వెయ్యికోట్లు కావాలని తెలిసీ వాగ్దానం చేయడం ఎన్నికల స్టంట్!

ముఖ్యమంత్రికి తెలియంది కాదు. అయినా ఎన్నికలు వచ్చాయి కాబట్టి, ఓటరు

కొరవ 11 పేజీలో

## నన్నాదరించిన వారందరికీ వినయపూర్వక ప్రణామాలు!


ఎన్. జనార్దనరెడ్డి


ఎన్. రాజ్యలక్ష్మి


సి.వి. శేషారెడ్డి


ఆనం రామనారాయణరెడ్డి

కాంగ్రెస్‌పార్టీకి, జిల్లా కాంగ్రెస్ నేతలకు ఇన్నాళ్లుగా నేను చేసిన సేవ, చూపిన విధేయతలను గుర్తించి, మెచ్చి నెల్లూరు జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నియమించిన పెద్దలకు నా కృతజ్ఞతలు

నన్నాదరించిన వారందరికీ విధేయుడుగా వుంటానని; కాంగ్రెస్ పార్టీ ఉజ్వల భవిష్యత్ సాధనకు ఉడతాభక్తిగా నాకు చేతనైన సేవ చేస్తానని ప్రమాణం చేస్తున్నాను.



నన్నపురెడ్డి పెంచలరెడ్డి

## ఫ్లాప్ అయితే పట్టుదల పెరుగుతుంది!

### చిరంజీవి ఉవాచ

హిట్లర్, మాస్టర్ చిత్రాలు హిట్ కావడంతో ఎం. శ్యాంప్రసాద్ రెడ్డి తీస్తున్న సోషియో ఫాంటసీ చిత్రంలో ఉత్సాహంగా నటిస్తున్నారు చిరంజీవి. తన పాత చిత్రాల గూర్చి వ్యాఖ్యానిస్తూ; నా చిత్రాలు ఏవీ నేను అప్‌సెట్ అయ్యేంతగా ఫ్లాఫ్‌కాలేదు. అదీగాక ఆశించిన రెస్పాన్స్ రానప్పుడు నేను నిరుత్సాహానికి లోను కాను సరికదా; మరింత పట్టుదలతో ముందు కొస్తాను. చిత్ర విజయం కోసం ఎటువంటి రిస్క్ అయినా చేస్తాను. కష్టపడి నటించడానికి వెనుకడుగు వేసే ప్రశ్నలేదు. ఇప్పటి వరకు నేను సాధించిన విజయాలకు నేను పొంగి పోవడం లేదు. సాధించ వలసిన దానికి కృషి చేయడమే నా లక్ష్యం. నా చిత్రాల్లో సహజంగా పాటలు, ఫైట్స్ ప్రేక్షకులు కోరుకొంటారు. అయితే అవే కాకుండా ఇమేజీకి భిన్నంగా వైవిధ్యంగా ఉన్న అన్ని రకాల పాత్రలు పోషించేందుకు ప్రతిభావంతులైన యువ దర్శకుల చిత్రాల్లో ప్రస్తుతం నటిస్తున్నాను. అందుకే నా రాబోయే చిత్రాలు కొత్త తరహాలో వుండి ప్రేక్షకుల్ని అలరిస్తాయని మెగాస్టార్ ధైర్యంగా చెప్పారు.

## `జీన్స్ లో' ఎన్నో వింతలు

బుచ్చిరెడ్డిపాళెం వాస్తవ్యుడు, అదృష్టం బాగా కలసి వచ్చిన నిర్మాత ఎ.ఎం. రత్నం కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి తీసిన జీన్స్‌చిత్రం టాలూకు షూటింగ్ దాదాపు పూర్తయ్యింది. భారతీయుడు, ప్రేమికుడు, జెంటిల్‌మెన్ చిత్రాలకు దర్శకత్వ బాధ్యతలు నెరపిన శంకర్ ఈ చిత్ర దర్శకుడు. ఈ చిత్రం విశేషాలను, మద్రాసులో విలేఖరులకు వివరించారాయన. గ్రాఫిక్ వర్క్ డిజిటల్ సౌండ్ సిస్టమ్‌లో ఈ చిత్రాన్ని విడుదల చేస్తున్నారు. ప్రపంచంలోని ఏడు వింతలనూ ఈ చిత్రంలోని ఒక పాటలో చూపుతారట. అమెరికాలో 40 రోజులపాటు తమ చిత్రం షూటింగ్ తీసామని, ప్రపంచ సుందరి ఐశ్వర్యారాయ్ హీరోయిన్‌గా నటించడం, రెహమాన్ సంగీతం ఈ చిత్రంలో ప్లస్ పాయింట్స్ అని చెప్పారు. ఈ చిత్రంలో నటీ మణులు రాధిక, లక్ష్మి ప్రత్యేక పాత్రలు పోషిస్తున్నారు. తెలుగులోకి కూడా డబ్ చేసే ఈ చిత్రంలో ప్రశాంత్ హీరో. పలు ప్రత్యేకతలున్న జీన్స్ ఏప్రెల్ నెలలో విడుదలవు తుంది.

### అశ్వనీదత్ చిత్రం

రామ్‌గోపాల్‌వర్మ దర్శకత్వం చేయకుండా వదిలేసిన అశ్వనీదత్ చిత్రం షూటింగ్ మళ్లీ ప్రారంభ మయ్యింది. చిరంజీవి హీరోగా నటించే ఈ చిత్రంలో సౌందర్య, అంజలా జవేరీలను హీరోయిన్లుగా ఎంపిక చేశారు. `రామాయణం ఫేం' గుణశేఖర్ ఈ చిత్రానికి ప్రస్తుత దర్శకుడు.

### ఆ రోజుల్లో ప్రేక్షకులు!

పౌరాణిక చిత్రాలు విరివిగా తయారయ్యే రోజుల్లో చిత్ర ప్రదర్శకులు రకరకాల గమ్మత్తులు చేసేవారు. సి. పుల్లయ్య, శాంతారాం తీసిన గోపాలకృష్ణను తమ థియేటర్‌లో ప్రదర్శిస్తూ `ప్రొజెక్టర్' ముందు నీలిరంగు అద్దాన్ని పెట్టారు. కృష్ణుడి తోపాటు, చెట్లు, పుట్టలు, పశువులు తెరపై నీలం రంగులో కనపడగానే ప్రజలు `ఆహా... కృష్ణలీల' అని కేకలు పెట్టారట. దాదా సాహెబ్ ఫాల్కే తీసిన లంకా దహనం దృశ్యాలను ఎర్ర అద్దం ముందు పెట్టి చూపించే సరికి హాలు అంటుకొందని ప్రేక్షకులు నీళ్ల కోసం పరుగు తీశారట. ఆ రోజుల్లో సినిమాలకు, ఈ రోజుల్లో వాటికి ఎంత తేడా వుందో చెప్పక్కర లేదేమో!

## నాకు డబ్బువద్దు, పేరూవద్దు!

అక్కినేని నాగేశ్వరరావు ఏడాదిన్నరగా ఏ చిత్రంలోనూ నటించ లేదు. చిత్రాలు లేక కాదు; సరైన కథ దొరక్క ఈ మధ్య కాలంలో 16 చిత్రాల్లో నటించమని నిర్మాతలు వెళ్లి అడిగినా ఆ పాత్రలు తనకు సరిపడవని సున్నితంగా తిరస్కరించారు. ఇంత కాలం వెయిటింగ్ తర్వాత కరుణ్ దర్శకత్వంలో, సి.హెచ్.ఆర్.బి. చౌదరి నిర్మిస్తున్న `పండగ'లో ఒకప్రధాన పాత్ర పోషించను ఒప్పుకొన్నారు. ఆ చిత్ర ప్రారంభం నాడు చాలా సేపు పత్రికల వారితో ముచ్చటించా రాయన. కొత్తగా పేరు సంపాదించు కోవడం కన్నా, వచ్చిన పేరుని కాపాడుకోవ డానికే నా ప్రయత్నమంతా; నన్ను నేను ప్రొటెక్ట్ చేసుకోవడానికే నేను ఈ మధ్య చిత్రాల్లో పనిచేయడం లేదు; డబ్బు కోసం ఏ వేషం పడితే ఆ వేషం వేసి నాగార్జునకీ, వెంకట్‌కీ సంపాదించి పెట్టాల్సిన అవసరం లేదు. ప్రేక్షకులు పరిశ్రమలో నన్నో స్థానంలో కూర్చో పెట్టారు. ప్రస్తుతం నా సంపాదన- వున్న పేరును పోగొట్టు కోకుండా జాగ్రత్త పడడమే అని భాష్యం చెప్పారు. ఇది నాగేశ్వరరావైతేనే చేయగలడని ప్రేక్షకులు కోరుకొనే పాత్రను `పండగ' చిత్రంలో తానుపోషిస్తున్నట్లు వివరించారు.

### అక్కినేని

## నేను డైరక్టర్ల యాక్టర్ని: నాగార్జున

తనకు అన్ని రకాల పాత్రలు పోషించడ మంటే ఇష్టమని అక్కినేని నాగార్జున చెప్పారు. ఫలానాపాత్ర, ఫలానా విధంగా చేయాలనే నియమం లేదు. నేను డైరక్టర్స్ యాక్టర్‌ని. డైరెక్టర్ ఎలా చెబితే అలా నటిస్తాను. డైరక్టర్‌ని బట్టి ఒక చిత్రంలో రొమాంటిక్ పాత్రలోకనిపించ వచ్చు; మరో చిత్రంలో రెబల్‌గా కన్పించవచ్చు. నాకు ఒక మూస తరహా అంటూ లేదు. మేనరిజమ్స్ అసలు కనపడనివ్వనని చెబుతూ, తాను నటించే చిత్రాలు పరిశీలించే వారికి ఈ విషయం అర్థమవు తుందన్నారు.

### విలన్ పాత్రలు ఇవ్వమంటున్న హీరో

ప్రేమ పేరు వింటేనే పలువురు పులకించి పోతారు. కాని పాపులర్ హిందీ హీరో షారూఖ్‌ఖాన్ మాత్రం ప్రేమించడ మంత విసుగైన పనిలేదంటున్నాడు. `దిల్‌వాలే దుల్హనియా లేజాయేంగే', దిల్‌తో పాగల్‌హై, ఎస్‌బాస్, పరదేశీ చిత్రాల్లో వరుసగా ప్రేమికుడి పాత్రలు పోషించి తనకు బోర్ కొట్టిందంటున్నాడు షారూఖ్. ఇక చస్తే రొమాంటిక్ హీరోగా నటించ నంటూ -బాజీగర్, డర్ వంటి యాంటీ హీరోల పాత్రలు ఇవ్వమని నిర్మాతలను అడుగుతున్నాడు.

### సన్నీ కొత్త ప్రియురాలు

ధర్మేంద్ర కుమారుడు సన్నీ డియోల్‌కి - డింపుల్ కపాడియా మీద వున్న ప్రేమ అందరికీ తెలిసిందే. డింపుల్‌కి వయసు మీద పడడంతో సన్నీకి ఆమె మీద మోజు తగ్గినట్లుంది. ఇటీవల వీరిద్దరికి గొడవ జరిగి సన్నీ

కొరవ 11 పేజీలో


## తృతీయ వర్ధంతి



బాబూ నీవు మాకు విషాదాన్ని మిగిల్చి భగవత్సన్నిధికేగి 17.12.1997 నాటికి మూడు సంవత్సరములు పూర్తి అవుతుంది. నీ మధురస్మృతులు జ్ఞాపకం చేసుకొంటూ, నీ ఆత్మకు శాంతిని ప్రసాదించాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ... శోకతప్త హృదయాలతో...

కుటుంబ సభ్యులు

మరియు

విజయలక్ష్మి ఎంటర్‌ప్రైజెస్
31, అన్నాపిళ్లై వీధి, చెన్నై - 600 001
Phones: (Off): 5229452, 517872; (Res) 5221687, 5249650
Pager: 9632 - 706974

D. అనిల్‌కుమార్

జననం 6.3.19969 మరణం 17.12.1994

చల్లటి ఎయిర్ కండిషన్ గాలులతో
చవులూరించే రుచుల వంటకాలతో
ఆహ్లాదపరిచే వాతావరణంతో
సుఖానుభూతి కల్గించే సీటింగ్ అమరికతో
సవినయ సర్వీసింగ్‌తో
అన్నిటినీ మించి సరసమైన ధరలతో

సింహపురీయుల సేవకోసం
సర్వాంగ సుందరంగా;
సర్వ సౌకర్య విలసితంగా
తీర్చిదిద్ది, తలుపులు తెరిచాం!

రండి, ఆనందం అనుభవించండి!

హోటల్ శివం
బార్ అండ్ రెస్టారెంట్
ఆచారివీధి, నెల్లూరు, ఫోన్: 320320



## కృతజ్ఞతాభివందనాలు

మా అమ్మాయి ప్రవంతి, స్వర్గీయ తిక్కవరపు సంతోష్‌రెడ్డి కుమారుడు శ్రీనివాసులురెడ్డిల వివాహం ఈ నెల 4 తేది నెల్లూరు శ్రీ కస్తూరిదేవి విద్యాలయంలో వైభవంగా జరిగిన సందర్భంలో స్వయంగా వచ్చి, లేఖాపూర్వకంగాను చిరంజీవులను ఆశీర్వదించి మమ్మానందింప జేసిన వారందరికి కృతజ్ఞతా పూర్వక అభివందనాలు అర్పించుకొంటున్నాము.

--- చలమల రమణారెడ్డి - భవాని

ప్రారంభోత్సవ శుభసమయంలో మంచిమనసుతో మమ్మాశీర్వదించిన
మిత్రులు, హితులు, శ్రేయోభిలాషులందరికీ

మా వినయపూర్వక ప్రణామాలు!

సంయుక్త ఫైనాన్షియల్ ఇన్వెస్ట్‌మెంట్స్ లిమిటెడ్
గోపిక-మాధవ్ కాంప్లెక్స్, ఆర్.ఆర్.స్ట్రీట్, నెల్లూరు.

ప్రమోటర్స్
గోపిక - మాధవ్
సిటీ థియేటర్స్, నెల్లూరు.

బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్

| | | |
|---|---|---|
| డేగా రామగోపాలరెడ్డి | : | ఛైర్మన్ |
| డేగా దేవకుమార్‌రెడ్డి | : | మేనేజింగ్ డైరెక్టర్ |
| డేగా దొరసానమ్మ | : | డైరెక్టర్ |
| డేగా సాధనారెడ్డి | : | డైరెక్టర్ |
| జి. కుమార్‌స్వామిరెడ్డి, I.A.S (Retd.) | : | డైరెక్టర్ |
| యం.వి. సూర్యనారాయణన్, F.C.A. | : | డైరెక్టర్ (ఫైనాన్స్) |
| బి.యస్. లక్ష్మీనారాయణ, | : | డైరెక్టర్ (ఆపరేషన్స్) |

సంప్రదించండి:
కె. విజయకుమార్
అసిస్టెంట్ జనరల్ మేనేజర్,
ఫోన్: 327515.